## ఎట్టకేలకు విజయవాడ పుష్‌పుల్ రైలు ప్రారంభం

కాజీపేట, అక్టోబర్ 16 : కాజీపేట–విజయవాడ జంక్షన్ల మధ్య నడిచే పుష్‌పుల్ రైలును రైల్వే అధికారులు ఎట్టకేలకు సోమవారం నుంచి ప్రారంభించారు. ఈ సెక్షన్‌లో జరుగుతున్న మూడోలైన్ పనుల కారణంగా రైల్వే అధికారులు నాలుగు నెలల నుంచి విజయవాడ పుష్‌పుల్ రైలును రద్దు చేశారు. ఈ రైలు ప్రతి రోజు ఉదయం 6 గంటలకు కాజీపేట నుంచి బయలుదేరి 11 గంటలకు విజయవాడకు చేరుకుంటుంది. అలాగే బల్లార్షా సెక్షన్‌లో మూడో లైన్ పనుల కారణంగా కాజీపేట–అజ్నీ మధ్య నడిచే ప్యాసింజర్ రైలును రద్దు చేసింది. తెలంగాణ ప్రాంతంలోని చాలమంది రోగులు మహారాష్ట్ర సేవాగ్రాంకు ఉచిత వైద్యం కోసం వెళ్తుతుంటారు. ఈ రైలును రద్దు చేయడంతో అక్కడికి వెళ్లడానికి రోగులు, సహాయకులు నానా తంటాలు పడుతున్నారు. రైల్వే శాఖ, అధికారులు స్పందించి ఈ రైలును, వరంగల్–హైదరాబాద్‌కు ప్రతి రోజు మధ్యాహ్నం నడిచే పుష్‌పుల్ రైలును తిరిగి ప్రారంభించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆధార్ కేంద్రాలు

వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 16 : వరంగల్ డివిజన్ తపాలా కార్యాలయం పరిధిలో ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ ఎం నరసింహస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దసరా సెలవుల సందర్భంగా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**మీ ఆదాయం, మీ చేతుల్లో**
★అందరు ఉన్న స్థితి నుండి ఉన్నతి స్థితికి చేరాలనుకునే వారికి శుభవార్త, పార్ట్/ ఫుల్ టైం పనిచేస్తూ నేలకు 50 వేల నుండి 1లక్ష వరకు సంపాదించుకునే అవకాశం. సంప్ర: 9848931457.
NTW-00

**WANTED**
jobs Apply Now!
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**
★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**CHANGE OF NAME**
★I, Almin, Abuwani, S/o. Madat Ali Abuwani, H.No. 8-8-54, Khojamohalla, Warangal-506002, Changed my name and shall hereafter be known as Almin Madat Ali Abuwani.
NT-6211

**VEHICLES FOR SALE**
TATA ACE FACE LIFT HT/ USED/ 2017 TS29T1839, ASHOK LEYLAND DOST RLS FSD BS IV/ USED/ 2017 TS07UE2970, HONDA CB SHINE/ NEW/ 2019 TS03EW7996, BAJAJ PULSAR NS 200/ NEW/ 2020 TS03ALTR9057, BAJAJ PULSAR NS 125/ NEW/ 2022 TS24KTR6264, HONDA CB SHINE DISC/ NEW/ 2022 TS24JTR7747, YAMAHA MT 15/ NEW/ 2022 TS26G7492, Hero Glamour XTEC/ NEW/ 2022 TS25G1471, SUZUKI GIXXER/ NEW/ 2022 UR, HONDA ACTIVA 6G/ NEW/ 2022 TS24G7946, HONDA CB SHINE DISC/ NEW/ 2023 TS24LTR4357, HERO PASSION XTEC/ NEW/ 2022 TS24H2703, BAJAJ PULSAR 150 DTS-I (ABS)/ NEW/ 2020 TS03FD4919.
KANAKADURGA FINANCE LTD
Cell: 9100068945

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# 3 క్వింటాళ్ల గంజాయి స్వాధీనం

- పుష్ప సినిమా తరహాలో వాహనంలో తరలిస్తుండగా పట్టివేత
- ఎల్కతుర్తి మండలం పెంచికల్‌పేట చెక్ పోస్ట్ వద్ద స్వాధీనం
- ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు, వాహనం సీజ్
- సీపీ అంబర్ కిషోర్ ఝా వెల్లడి


డీసీఎం వాహనంలో పెద్ద ఎత్తున గంజాయి తరలిస్తున్న ఇద్దరు స్మగ్లర్లను అరెస్ట్ చూపిస్తున్న సీపీ

సుబేదారి, అక్టోబర్ 16 : పుష్ప సినిమా తరహాలో అనుమానం రాకుండా డీసీఎం వాహనంలో తరలిస్తున్న రూ.75 లక్షల విలువైన మూడు క్వింటాళ్ల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. సోమవారం హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో సీపీ అంబర్ కిషోర్ ఝా వివరాలు వెల్లడించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం, కార్గావ్ జిల్లాకు చెందిన కోలి రాజావర్మ, మహారాష్ట్ర జల్‌గావ్ జిల్లా ఆకుల్‌దేడకు చెందిన పార్టిల్ నామ్‌దేవ్, రాహుల్ సబులే, శుభం గోతీరాం సబులే, శేషుకుమార్ ముఠాగా ఏర్పడి గంజాయి రవాణా చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ –ఒడిషా సరిహద్దుల్లో తక్కువ ధరకు మూడు క్వింటాళ్ల గంజాయి కొనుగోలు చేసి రెండు కిలోల చొప్పున ప్యాకెట్లు తయారు చేశారు. ఇంటి పైకప్పులో పెంకులు అమర్చినట్లు గంజాయి ప్యాకెట్లు అమర్చి మీద తాడి పత్రి కప్పి మహారాష్ట్రకు తరలిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎల్కతుర్తి మండలం పెంచికల్‌పేట వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద టాస్క్‌ఫోర్స్, ఎల్కతుర్తి పోలీసులు వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. వాహనం రిజిస్ట్రేషన్ నంబర్, ఇంజిన్ నంబర్‌కు తేడా ఉండడంతో అనుమానం వచ్చి క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో గంజాయి లభించింది. నిందితులు కోలి రాజావర్మ, పార్టిల్ నామ్‌దేవ్‌ను విచారించగా గంజాయి రవాణా చేస్తున్నట్లు అంగీకరించారు. మరో ముగ్గురు నిందితులు రాహుల్‌సబులే, శుభం గోతీరాం సబులే, శేషుకుమార్ పరారీలో ఉన్నారని సీపీ తెలిపారు. ముఠాను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్, టాస్క్‌ఫోర్స్ సీఐ దేవేందర్, కమలాపూర్ సీఐ సంజీవ్, ఎల్కతుర్తి ఎస్సై రాజ్‌కుమార్, టాస్క్‌ఫోర్స్ ఎస్సై శరత్, సిబ్బందిని సీపీ అభినందించారు.

### గంజాయిని పట్టుకున్న పోలీసులు

కేసముద్రం: మండల కేంద్రంలో రూ.4 లక్షల విలువైన 16 కిలోల ఎండు గంజాయి పట్టుకున్నట్లు మహబూబాబాద్ డీఎస్పీ సత్యనారాయణ తెలిపారు. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఒడిస్సాకు చెందిన రంజితకుమార్ ప్రధాణ్ ఒడిస్సాలో 16 కిలోల ఎండు గంజాయిని కొనుగోల్ చేసి, తెలంగాణకు రైల్‌లో తీసుకువస్తున్నాడు. ఈ క్రమంలో రైల్లో పోలీసులను చూసిన రంజితకుమార్ ప్రధాణ్ కేసముద్రం రైల్వేస్టేషన్‌లో దిగాడు. కేసముద్రంలోని గాంధీ సెంటర్‌లో పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించగా, అతడిని పట్టుకొని పరిశీలించగా, రెండు బ్యాగుల్లో 16 కిలోల ఎండుగంజాయిని గుర్తించినట్లు తెలిపారు. పంచనామా చేసి, గంజాయిని స్వాధీనం చేసుకొని అతడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి పట్టుకోవడానికి సహకరించిన ఎస్సై తిరుపతి, పోలీస సిబ్బంది, రైల్వే ఆర్పీఎఫ్ సిబ్బందిని డీఎస్పీ సత్యనారాయణ, సీఐ రమేశ్ అభినందించారు.

# దారి దోపిడీ ముఠా అరెస్టు..


దొంగల అరెస్టు చూపుతున్న ఏసీపీ డేవిడ్‌రాజ్

హసన్‌పర్తి, అక్టోబర్ 16 : హైవేలపై రాత్రి వేళల్లో దోపిడీలు చేస్తున్న ముగ్గురిని హసన్‌పర్తి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్, సీఐ గోపి కథనం ప్రకారం.. పరకాల మండలం, కామారెడ్డిపల్లికి చెందిన తిక్క యశ్వంత్ (22), కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం శాయంపేటకు చెందిన దారంగుల అంజీ(24), హనుమకొండ బాలసముద్రంకు చెందిన కుమ్మరి రాజేశ్ (24) ముఠాగా ఏర్పడి రెండు రోజుల క్రితం హసన్‌పర్తి చెరువు కట్ట వద్ద ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ సిబ్బంది నిద్రిస్తున్న సమయంలో మొబైల్స్ దొంగతనం చేశారు. సిబ్బంది ఫిర్యాదుతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సెంట్రల్ జోన్ డీసీపీ బారి పర్యవేక్షణలో కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్ నేతృత్వంలో హసన్‌పర్తి సీఐ తుమ్మ గోపి ఒక స్పెషల్ టీంను ఏర్పాటు చేశారు. సోమవారం హసన్‌పర్తి చెరువు కట్ట వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా, బైక్‌పై ముగ్గురు వ్యక్తులు వస్తూ పోలీసులను చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకున్నారు. వారిని విచారించగా రెండు నెలల పరిధిలో ఔటర్‌రింగు రోడ్డు కోమటిపల్లి టోల్ ప్లాజా వద్ద లారీ అద్దాలు పగులగొట్టి నిద్రిస్తున్న డైవర్ పాకెట్‌ను కట్ చేసే క్రమంలో అతడు లేవడంతో రాళ్లతో దాడి చేసి పారిపోయామని చెప్పారు. రూ.3 వేల నగదు, సెల్‌ఫోన్ దొంగిలించామని, ఓఆర్‌ఆర్‌పై మరో లారీని ఆపి డ్రైవర్‌ను కొట్టి అతడి వద్ద ఉన్న రూ.30వేలను ఎత్తుకెళ్లినట్లు ఒప్పుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఏసీపీ తెలిపారు. కేసును ఛేదించిన సీఐ గోపి, ఎస్సై రాజు, ఏఏవో సల్మాన్ పాషా, ఐటీ కోర్ టీం నగేశ్, క్రైమ్ కానిస్టేబుల్ క్రాంతి, మధును సీపీ అభినందించారు.

## ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాస్తూ..

- ఇన్విజిలేటర్లకు పట్టుపడ్డ ఓపెన్ టెన్త్ విద్యార్థులు
- మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో కేసు

పోచమ్మమైదాన్, అక్టోబర్ 16 : ఒకరికి బదులు మరొకరు ఓపెన్ టెన్త్ పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులు పట్టుపడిన సంఘటన వరంగల్ మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగింది. పరీక్ష ప్రారంభంలోనే ఇన్విజిలెటర్లు హాల్‌టికెట్ల ద్వారా నకిలీ విద్యార్థులను గుర్తించి, మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మట్టెవాడ సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ మట్టెవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెంటర్‌లో ఓపెన్ టెన్త్ సప్లమెంటరీ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెలుగు పరీక్షకు రాయడానికి విద్యార్థులు హాల్ టికెట్లు తీసుకుని తమకు కేటాయించిన రూంలోకి వెళ్లారు. పరీక్ష ప్రారంభంలో ఇన్విజిలేటర్లు విద్యార్థులకు సంబంధించిన హాల్ టికెట్లు పరిశీలిస్తున్నప్పుడు కొంతమంది విద్యార్థులపై అనుమానం వచ్చింది. దీంతో వెంటనే ఓ రూంలో పరిశీలించగా, ఐదుగురు విద్యార్థులు ఒకరికి మరొకరు హాల్ టికెట్ తీసుకుని వచ్చి పరీక్ష హాల్‌లో కూర్చుకున్నారు. అలాగే మరో రూంలో మరొక విద్యార్థికి మరో విద్యార్థి పరీక్ష రాయడానికి వచ్చి కూర్చున్నాడు. రూం నంబర్ 3లో ఎండీ సోఫియన్‌కు బదులు ఎండీ మాషుక్, ఎండీ అబీద్ అలీకి బదులు ఎండీ ఇషాక్, ఎండీ ఆరీఫ్ ఉల్లాకు బదులు షేక్ అమాన్, ఇష్రత్ కౌనేన్‌కు బదులు షాహేదా బేగం, హుస్నా గోహెర్‌కు బదులు హుస్నా గాహర్, నాలుగో రూంలో ఎండీ అబ్దూ ఖురేషికి బదులు ఎండీ అక్మల్ పరీక్ష రాయడానికి వచ్చినప్పుడు ఇన్విజిలేటర్లు గుర్తించారని పోలీసులు తెలిపారు. దీంతో పరీక్షా సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ అరుణ ఫిర్యాదు మేరకు 12 మంది విద్యార్థులపై మాల్ ప్రాక్టీసుతో పాటు కేసు నమోదు చేసినట్లు వారు వివరించారు.

**APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
DPO శాఖ, వరంగల్ అర్బన్ జిల్లా, రీజినల్ ఆఫీస్ : వరంగల్.

**స్వాధీనతా ప్రకటన**
**రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ DPO శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం. 3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ తెలిపిన **రుణగ్రహీతలు: శ్రీ కత్తెరసాల గణేష్, తండ్రి: లక్ష్మీకాంత్,** నివాసం: ఇం.నెం. 47–5–1328, KSR గార్డెన్స్ దగ్గర, ములుగు రోడ్, వరంగల్ వారికి **15-06-2021** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **31-05-2021** నాటికి **రూ. 47,34,747/- (నలభై ఏడు లక్షల ముప్పై నాలుగు వేల ఏడు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు **01-06-2021 నుండి** కాంట్రాక్చువల్ రేట్ వంతున భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ|| వాటితో కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

రుణగ్రహీత/హామీదారు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **11 అక్టోబర్, 2023**న నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **31-05-2021** నాటికి **రూ. 47,34,747/- (నలభై ఏడు లక్షల ముప్పై నాలుగు వేల ఏడు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొ|| వాటితో కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, DPO శాఖ** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్ 8లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**
శ్రీ కత్తెరసాల గణేష్ పేరున ఉండి వరంగల్, హన్మకొండ రెవెన్యూ గ్రామం వద్దగల 4256 చ.అడుగుల బిల్టప్ ఏరియాతో 600 చ.గజాల విస్తీర్ణం, సర్వే నెం. 624, ప్లాట్ నెం. 48 మరియు 50లో ఇం.నెం. 47–5–1328 కలిగిన ఆస్తి మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** 30' వెడల్పు రోడ్, **పడమర:** 30' వెడల్పు రోడ్, **ఉత్తరం:** ఖాళీ ప్లాట్ నెం. 47 & 49, **దక్షిణం:** ఇతరుల భూమి.

**తేది: 11-10-2023**
**ప్రదేశం: వరంగల్**
**A/c No: GPAB 73148078580**
సం/–
**అధీకృత అధికారి/రీజినల్ మేనేజర్,**
**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్.**